


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు 07


# కృతజ్ఞతలు చెప్పడానికే వచ్చా

- గిరిజనుల అభివృద్ధికి ఇందిరా సౌర గిరిజన వికాసం
- విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట, ప్రజల బాట
- పివిటిజి గిరిజనులందరికి ఇందిరమ్మ ఇల్లు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**జైనూరు,జనవరి22,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రావాలని అది వచ్చేవరకు విశ్రమించమని పీపుల్స్ మార్చ్‌లో తనతో పాటు అనేకమంది నడిచారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది, అధికారంలోకి రాగానే మళ్లీ రావాలని మీరంతా దీవించి పంపారు, మీరంతా చెప్పినట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మీ సమస్యలు తీరుస్తుంది, మీరు కోరుకున్నట్టే కృతజ్ఞతలు తెలవడానికి తాను వచ్చానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండలం జాంగాం క్రమంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. తెచ్చుకున్న రాష్ట్రంలో స్వేచ్ఛ పోయింది, ఈ ప్రాంత సంపద ఇక్కడి ప్రజలకు చెందాలని ఆనాడు మీరు కోరారు. మీరు కోరిన విధంగానే ప్రజా ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం, అభివృద్ధి సంక్షేమ పథకాలకు లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పీపుల్ స్పార్ట్స్ పాదయాత్ర లో భాగంగా ఆనాడు ప్రతిరోజు నన్ను కలిసిన వారిని, వారు విజ్ఞప్తి చేసిన సమస్యలను వివరంగా రాసుకున్నాను. బడ్జెట్లో ఆయా అంశాల పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నానని తెలిపారు. 2023 మార్చిలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో గిరిజనులు అటవీ భూముల హక్కులు,సాగు సమస్యలను వివరించారు ప్రజా ప్రభుత్వం వచ్చాక గిరిజనుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వారికోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరా సౌర గిరిజల వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. 2023 మార్చిలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి పాదయాత్ర ప్రారంభించి ఖమ్మంలో ముగించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సమయంలో ఆయనకు ప్రజలు చేసిన విజ్ఞప్తులు, సమస్యలను ప్రజా ప్రభుత్వం వచ్చాక పెద్ద సంఖ్యలో పరిష్కరించారు.

మిగితా.... 2లో

## ప్రజా భవన్‌లో భోజనానికి రండి

**- నేను రెండుసార్లు వచ్చాను,మీరు నాకు భోజనం పెట్టారు నాతో పాదయాత్రలో నడిచారు - గంగుబాయితో ఆవిడ గ్రామంలో ముఖాముఖి నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**జైనూర్,సూర్య మేజర్ న్యూస్**

జనవరి22,2026:సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం గత టిఆరస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీఎల్పీ నేతగా నాడు భట్టి విక్రమార్క



పీపుల్ స్పాట్స్ పేరిట పాదయాత్ర చేశారు. ఆ క్రమంలో అనేక గ్రామాలు తిరిగారు. గ్రామస్తులతో కూర్చొని మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు, పాదయాత్ర సందర్భంగా ఆయా గ్రామస్తులు భట్టి విక్రమార్కతో అడుగులో అడుగు వేశారు. ప్రజా ప్రభుత్వం వస్తుంది మళ్లీ రావాలని నాడు దీవించి పంపారు. వారి దీవెనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజల విజ్ఞప్తులను ప్రత్యేకంగా నమోదు చేసుకున్న డిప్యూటీ సీఎం వాటిని దాదాపు పరిష్కరించారు.

( మిగితా.... 2లో )

## సరైన పత్రాలతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** వ్యవసాయ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ సమయంలో పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం రాంపూర్ గ్రామంలో భూముల రీ సర్వే చేయడంపై ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ జ్యోత్స్న,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం పాలన సమయంలో భూములు అన్ని వారి ఆధీనంలో ఉండేవని,భూములు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత సీలింగ్,ఇనాం, లావుని పట్టాలు,38- ఈ, పట్టా భూములు వంటి అనేక రకాలుగా విభజించి సర్వే నెంబర్, ఖాతా నెంబర్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమయంలో జరిగిన భూమార్పులకు సంబంధించి న్యాయస్థానాలలో కొన్ని కేసులు కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జాతీయ రహదారుల విస్తరణలో పోతున్న భూములకు పరిహారం అందించడంలో అసలు పట్టాదారులు, అనుభవదారుల విషయంలో సమస్యలు ఏర్పడి పరిహారం జారీలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భూమి రకాల వారీగా క్రమబద్ధీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని,ఈ క్రమంలో అందిన దరఖాస్తులలో అర్జులను రికార్డులను సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

( మిగితా...2లో )

## నాగోబా చెంత మంత్రి కొండా సురేఖ ప్రత్యేక పూజలు

**ఆదిలాబాద్(ఇంద్రవెల్లి ),మేజర్ సూర్య న్యూస్ :** ఆదిలాబాద్ జిల్లాలోని ప్రముఖ ఆదివాసీల ఇలవేల్పు, కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి మెస్రం వంశీయులు, అధికారులు స్వాగతం పలికారు. నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో



వర్ధిల్లేలా చూడాలని మొక్కుకున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్,నాగోబా ఆలయ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, ఆదిలాబాద్ డీసిసి ప్రెసిడెంట్ జాదవ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాగోబా దర్బార్‌లో వరాల జల్లు

**- ఆలయ అభివృద్ధికి రూ. 22 కోట్లు మంజూరు**

**అదిలబాద్(ఇంద్రవెల్లి ) సూర్య మేజర్ న్యూస్ :** ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక, దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన 'నాగోబా జాతర'లో భాగంగా నిర్వహించిన నాగోబా దర్బార్ గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ, అటవ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాగోబా ఆలయ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 22 కోట్లు మంజూరు,. ఆలయంలో పనిచేసే ఏడుగురు సిబ్బందికి ప్రభుత్వం తరఫున





వేతనాలు,1942 నుంచి కొనసాగుతున్న దర్బార్ లక్ష్యం ఆదివాసీల సమస్యలను వినడమే. పోడు భూములు, అటవీ ప్రాంతాల్లో రహదారులు, ఇందిరమ్మ ఇళ్ల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తాం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గిరిజన ప్రాంతాల్లో విద్య కోసం రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,రూ. 13 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లాలో 16,405 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 156 కోట్లు విడుదల చేశాం. పీవీటీజీలకు ప్రత్యేకంగా 639ఇళ్లు మంజూరయ్యాయి. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ తండాల్లో శాంతిభద్రతలతో పాటు ఆదివాసీల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది. ఈ సందర్భంగా మంత్రి గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను పంపిణీ,అటవీశాఖ రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు. భద్రాచలం,మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన కళాకారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఆలయ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,మేస్రం వంశీయులు,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 23 జనవరి 2026

# కృతజ్ఞతలు చెప్పడానికే వచ్చా

## ...గిరిజనుల అభివృద్ధికి ఇందిరా సౌర గిరిజన వికాసం ..విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట, ప్రజల బాట ..పివిటిజి గిరిజనులందరికి ఇందిరమ్మ ఇల్లు .. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మొదటి పేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో నాడు పాదయాత్ర సమయంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు వాటి పరిష్కారం ఇంకా మిగిలిపోయిన సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అటవీ హక్కుల చట్టం కింద గిరిజనులు సాగు చేసుకునేందుకు వారికి పట్టాలు ఇచ్చాం, ఆ భూములు సాగు చేసుకునేందుకు విద్యుత్ సరఫరా విషయంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఇందిరా సౌర గిరి జలవికాసం పథకాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ పథకంలో ప్రభుత్వమే బోరు వేయించి సోలార్ పవర్ ద్వారా విద్యుత్ సదుపాయం, డ్రిప్పు, ఆర్థికంగా లాభపడేందుకు పామ్ ఆయిల్, అవకాడో వంటి మొక్కలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఈ పథకాన్ని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రారంభించామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాము చెప్పినట్టుగానే ధరణి స్థానంలో భూభారతి కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు.తన పాదయాత్ర సందర్భంగా విద్యుత్ సమస్యలను గిరిజనులు వివరించిన విషయం తనకు గుర్తుందని అదృష్టవశాత్తు ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే తనకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు విద్యుత్ శాఖ సైతం అప్పగించారని తెలిపారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు



అధికారులు వారానికి రెండు రోజులు పొలం బాట, ప్రజల బాట పడుతున్నారని అధికారులే మీ వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు.ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే అనారోగ్య సమస్యలు ఎదురైతే ఫోన్ చేయగానే 108 ఎలా వస్తుందో కరెంటు సమస్య ఉన్నవారు 1912 నెంబర్ కు కాల్ చేస్తే విద్యుత్ అధికారులే మీ వద్దకు వచ్చి 24 గంటల్లో ఒక వాహనంలో వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. పివిటిజి గిరిజన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఎంత తొందరగా కట్టుకుంటే అంత ఉపయోగం మీరు ఎంత వేగంగా కట్టుకుంటే అంత వేగంగా ప్రభుత్వం విలువ తెలుస్తుంది అని తెలిపారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం అన్నారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాదు మహిళల చేత బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తున్నామని వివరించారు.పాదయాత్ర సమయంలో విద్యా వ్యవస్థ బాగాలేదని విన్నవించారు అంశాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సభ్యులు ఆలోచించి పేద బిడ్డలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు



యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నమని తెలిపారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని రాష్ట్రంలో ఒకేసారి వంద పాఠశాలల నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. ఉట్నూరు ఆసిఫాబాద్ రహదారి వెడల్పుకు పాదయాత్ర సమయంలో విజ్ఞప్తి చేశారు మీ అందరి కోరిక మేరకు ఆ పనిని మంజూరు చేసి హమ్ పథకంలో రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలవబోతున్నట్లు తెలిపారు. ఉట్నూరు కరిమెరి రోడ్డు వెడల్పు, అనార్పల్లి వంతెన నిర్మాణం కోసం అడిగారు వాటిని మంజూరు చేసినట్టు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఓజా తెగ తయారు చేసే హస్తకళల వస్తువులను ఉమ్మడి రాష్ట్రంలో ఐటీడీఏ ద్వారా మార్కెటింగ్ చేసేవారు గత పది సంవత్సరాలు పట్టించుకోలేదని విజ్ఞప్తి చేశారు. మీ విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం రాగానే మీ వృత్తిని సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ కింద ప్రభుత్వం గుర్తించిందని, చేతి పనిముట్లకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్,ట్రై కార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్,జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి,ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ కె.హరిత,జిల్లా ఎస్పి నితిక పంత్ ,డీఎఫ నీరజ్ కుమార్ ,అదనపు కలెక్టర్ దీపక్ తివారి,ఏ ఎస్ పి చిత్తరంజన్,ఏఎంసీ చైర్మన్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్ లో భోజనానికి రండి

## - నేను రెండుసార్లు వచ్చాను, మీరు నాకు భోజనం పెట్టారు నాతో పాదయాత్రలో నడిచారు-గంగుబాయితో ఆవిడ గ్రామంలో ముఖాముఖి నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మొదటి పేజీ తరువాయి...

ఈ నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపేందుకు తిరిగి తాను పాదయాత్ర ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా తాను పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం దేవుగూడ గూడెంలోలక్ష్మీబాయి, గంగు భాయ్ తనకు ఆనాడు భోజనం పెట్టడమే కాదు, తనతో పాటు కొన్ని కిలోమీటర్ల మేర నడిచారు. ఈ



విషయాన్ని గుర్తుపెట్టుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తిరిగి ఆ గూడానికి వెళ్లారు. వారందరినీ పిలిచి పక్కన కూర్చోబెట్టుకుని నాటి ఫోటోలు చూపిస్తూ ఆనాటి విషయాలను గుర్తు చేశారు. తాను కూర్చున్నది, వారు చెప్పిన సమస్యల గురించి ప్రస్తావించారు. ఇళ్ల సమస్య, డ్రైనేజీ వాటర్ సమస్య, పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలను, విద్యుత్ పరిష్కరించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులతో కలిసి ఆయన గూడెం గ్రామస్తులతో భేటీ అయ్యారు ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, పిఎసిఎస్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోజు పాదయాత్రలో నాకు గంగుబాయి, లక్ష్మీ భాయ్ ఇద్దరు భోజనం పెట్టారు నా చేతిలో చేయి వేసి కొన్ని కిలోమీటర్లు నడిచారు, ప్రభుత్వం వస్తుందని ఆశీర్వదించి పంపారు. వారు ఆశీర్వదించినట్టుగా ప్రజా ప్రభుత్వం వచ్చింది వారిద్దరిని హైదరాబాదులో నేను ఉంటున్న ప్రజాభవన్ కు భోజనానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాను. వారు హైదరాబాద్ కు వచ్చేందుకు, తిరిగి వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్,ట్రై కార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్,జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి,ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ కె.హరిత,జిల్లా ఎస్పి నితిక పంత్ ,డీఎఫ్ఓ. నీరజ్ కుమార్ ,అదనపు కలెక్టర్ దీపక్ తివారి,ఏ ఎస్ పి చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ పొందుపరచడంతో,భూముల నమోదు విషయంలో పొరపాట్లు తలెత్తినట్లయితే సదరు దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న ధృవపత్రాలతో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. పట్టాదారు మరణించినట్లయితే అట్టి భూమి వారసుల పేరిట మార్చేందుకు సరైన పత్రాలు సమర్పించాలని తెలిపారు. అన్ సర్వేయిడ్ భూముల జాబితా క్రింద నమోదు అయిన భూములకు సంబంధించి భూ భారతిలో దరఖాస్తు చేసుకున్నట్లయితే రికార్డులను సరిచూసి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.భూ సమస్యలపై అందిన దరఖాస్తులను వివిధ స్థాయిల వారీగా పరిశీలించడం జరుగుతుందని, పహాని పరంగా భూ వివరాలను నిర్ధారించుకుని మ్యాపు రూపొందించడంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, రికార్డులలో వివరాల నమోదు తరువాత సవరించడం కష్టతరమని, నమోదుకు ముందే నిర్ధారించు కోవాలని తెలిపారు. హద్దుల నిర్ధారణ, క్షేత్రస్థాయి పరిశీలన, రెవెన్యూ రికార్డుల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన భూభారతి





కార్యక్రమంలో భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం



రేపల్లెవాడ గ్రామంలో గల మహేశ్వరి కాటన్ మిల్లును సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేయాలని, సకాలంలో రైతుల ఖాతాలలో సంబంధిత నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తంగళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న వంటశాల నిర్మాణ పనులు, మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనమిది నెలల బాలిక కడుపు నుండి బ్యాటరీని తొలగించిన సతీష్ గ్యాస్ట్రో హాస్పిటల్ వైద్యుడు

**మంచిర్యాల టౌన్, జనవరి 22,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన బడుగు రాజేష్ గౌతమి దంపతుల కూతురు బ్లెస్సి అనే ఎనిమిది నెలల బాలిక ఆడుకుంటూ బటన్ బ్యాటరీని అనుకోకుండా మింగేసింది.బ్లెస్సీ కుటుంబ సభ్యులు అది గమనించి మంచిర్యాల పట్టణం లో సతీష్ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ డాక్టర్ జి. సతీష్ ని సంప్రదించారు.డాక్టర్ సతీష్ వైద్య పరీక్షలు నిర్వహించి,ఎండోస్కోపీ ద్వారా బాలిక మింగిన బ్యాటరీని అత్యంత చాకచక్యంగా బాలిక కడుపులోనున్న బ్యాటరీని బయటకి తీశారు. డాక్టర్





సతీష్ మాట్లాడుతూ బ్యాటరీలు కడుపులో ఉండడం వల్ల అవి ఆసిడ్ రిలీజ్ చేస్తాయని,దీని కారుణంగా కడుపులో సమస్యలు తలెత్తుతాయని అన్నారు.ఎండోస్కోపి ద్వారా బాలిక నోటి నుండి బాటరీ ను బయటకు తీసామన్నారు.ఇంత చిన్న బాలికకు ఇలాంటి చికత్స చేయడం మంచిర్యాలలో తొలిసారి అన్నారు. హైదరాబాద్ లాంటి మహా నాగరాలలో మాత్రమే చిన్న పిల్లలకు ఇలాంటి చికత్స చేస్తారన్నారు.

# హెల్మెట్ అనేది కేవలం జరిమానా తప్పించుకునేందుకు కాదు, మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచం : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

## - అరైవ్ - అలైవ్ - రోడ్డు భద్రతపై షాపింగ్ మాల్ లో ట్రాఫిక్ పోలీస్‌చే అవగాహన







**మంచిర్యాల,జనవరి22,సూర్య మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజలు, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "అరైవ్ – అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో వేంకటేశ్వర షాపింగ్ మాల్‌లో గురువారం యాజమాన్యం, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ మాట్లాడుతూ ప్రతి రోజు బయటకు అవసరాల నిమిత్తం, ఉద్యోగ రీత్యా వచ్చినప్పుడు రోడ్డు దాటే సమయంలో ప్రతి ఒక్కరూ ఎడమ--కుడి వైపు జాగ్రత్తగా చూసుకొని మాత్రమే రోడ్ క్రాస్ చేయాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. హెల్మెట్ అనేది కేవలం జరిమానా తప్పించుకునేందుకు కాదు, మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచం అని వివరించారు. ప్రతి ఒక్కరి వెనుక కుటుంబం ఉంటుందని, మన సురక్షిత ప్రయాణమే వారి భవిష్యత్తుకు భరోసా అని తెలిపారు. అలాగే వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండటం ఎంతో అవసరం, ప్రమాద సమయంలో అది ఆర్థిక భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించి "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని సాధిద్దాం అని అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## వన్యప్రాణుల గణనను పరిశీలించిన
# జిల్లా అటవీ అధికారి

**సారంగాపూర్,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని కౌట్ల (బి ) అటవీ పరిధిలో వన్యప్రాణుల గణానను జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖ్దేవ్




బోబడే,గురువారం పరిశీలించారు. వన్యప్రాణుల గణానను సిబ్బంది ఏ విధంగా నమోదు చేస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించి,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా అటవీ క్షేత్ర అధికారి రామకృష్ణారావు,సారంగాపూర్ మండల ఉప అటవీ క్షేత్ర అధికారి మొహమ్మద్ నజీర్ ఖాన్,బీట్ అధికారి వెన్నెల తదితరులు ఉన్నారు.

## అనుమతి లేని ఎరువులు పట్టివేత
# పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**- 1.25 లక్షల విలువైన ఎరువులు స్వాధీనం**
**- అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు-ఏవో గిరిరాజ్**

**లోకేశ్వరం,జనవరి22,సూర్య మేజర్ న్యూస్ :** లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో కొందరు వ్యక్తులు అనుమతులు లేని ఎరువులు విక్రయిస్తున్నారన్న సమాచారంతో బుధవారం మన్మధ్ గ్రామంలో వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు మండల వ్యవసాయ అధికారి గిరిరాజ్ తెలిపారు. వారి


పట్టుకున్న ఎరువులతో మండల వ్యవసాయ అధికారి

వద్దనుండి 85, సంచుల సీఎంఎస్(రసాయన ఎరువు) 51,సంచుల గుళికలు,2,సంచుల జింక్ సల్ఫేట్,మొత్తం సుమారు 1లక్ష 25,000/ విలువైన ఎరువులను స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించామని అన్నారు. కొందరు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ప్రభుత్వ గుర్తింపుతో పాటు ఎలాంటి అనుమతులు లేని ఎరువులు విక్రయించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయాధికారి ఫిర్యాదుతో ఎల్లయ్య అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ తెలిపారు.

## బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేసిన జర్నలిస్ట్ అరెస్ట్ -వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెదిరింపులకు పాల్పడి,డబ్బులు డిమాండ్ చేసిన ఒక జర్నలిస్ట్‌ను అరెస్ట్




చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ వివరాల ప్రకారం, భూక్తపూర్‌కు చెందిన ఫిర్యాదుదారు బండారి సతీష్ గత నాలుగు నెలలుగా ఫెరోజ్ ఖాన్ (జర్నలిస్ట్) అనే వ్యక్తి నుండి ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు గురయ్యాడు. ఫిర్యాదుదారునిపై నెగటివ్ స్టోరీ రాస్తానని, రాబోయే ఎన్నికల్లో ఓడిపోయేలా ప్రచారం చేస్తానని భయపెట్టి, రూ. 50,000/- డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ బెదిరింపుల కారణంగా భయపడ్డ ఫిర్యాదుదారు రూ. 10,000/-ను అతనికి ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 17న మళ్లీ ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడగా, ఫిర్యాదుదారు ఎదురు తిరగడంతో నిన్న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో ఫిర్యాదుదారుని పేరుతో వివిధ వాట్సాప్ గ్రూపులలో ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా పోస్టులు చేసినట్లు గుర్తించడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు,నేరానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ప్రజలపై బెదిరింపులు, డబ్బుల డిమాండ్ వంటి అక్రమ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని,ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ ప్రజలకు సూచించారు. బాధితులు ఎవరైనా ఇలాంటి చర్యల వల్ల ఇబ్బంది పడి ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని పోలీసులు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ఇతనిపై గతంలో కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్‌ని బెదిరించి డబ్బులు అడిగిన చేసిన ఘటనలో మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి,రిమాండ్‌కు తరలించడం జరిగిందని గుర్తు చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

**మంచిర్యాల టౌన్, జనవరి 22,సూర్య మేజర్ న్యూస్:** జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలుగోన్నా




మంచిర్యాల్ డిసిపి ఏ. భాస్కర్, మంచిర్యాల ఆర్డిఓ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేసిన సూర్యనారాయణ సేవా సమితి సేవలు ప్రశంసించారు. సేవా సమితి అధ్యక్షులు మనోజ్ తన తండ్రి ఆశయాలను గుర్తు చేసుకుంటూ రక్తదానం శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. సేవా సమితిని, కళాశాల బృందం సేవాపరమైన కార్యక్రమాలను ఇలాంటి సేవలు నిర్వహిస్తే మా సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు. రక్తదాతలను ఉద్దేశించి రక్తదానం చేయండి ప్రాణదాతలుగా మారండి అని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో 30 మంది రక్త దాతలు పాల్గొని స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నరేందర్ రెడ్డి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్,శ్రీ సూర్యనారాయణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కుర్మాచలం మనోజ్ , కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు డాక్టర్ ఎం కుమార స్వామి,డాక్టర్ కె రాజయ్య, ఎన్ సి సి కేర్ టె కర జె మహేష్ కుమార్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, ఇతర సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

**లక్షెట్టిపేట, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్ :**

రాబోతున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేసి తమ సత్తా చాటుతారని ఆ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంతెన సంపత్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటీ సీఎం ఆదేశాలతో తెలంగాణలోని అన్ని జిల్లాలోని మున్సిపాలిటీల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందన్నారు. జనసేన పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం పనిచేస్తోందని వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ సిద్ధాంతాలు పని చేస్తాయని తెలిపారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ఆడహాక్ కమిటీ మెంబర్ మాయ రమేష్,రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు సాగర్, అప్పని రక్షిత్ వర్మ, నాయకులు బియ్యాల దినేష్, అజ్మీరా సాయి, ప్రవీణ్, అవునూరి కిరణ్, శేఖర్,తన్నీరు సాయి తదితరులు పాల్గొన్నారు.



## నిజాన్ని నిర్భయంగా వెలువరించేది
# సూర్య పత్రిక...మండల అధికారులు

**- సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన తాసిల్దార్,ఎంపీడీవో, ఎస్ఐ**

**పెంచికల్ పేట్, జనవరి 22,సూర్య మేజర్ న్యూస్:**

అవినీతిపరుల గుండెల్లో సూర్య ముందంజ ఉందని నిజాన్ని నిర్భయంగా వార్తలను సేకరించి ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక పనిచేస్తుందని తహసీల్దార్ తిరుపతి, ఎంపీడీఓ ఆల్బర్ట్,ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. గురువారం రోజు మండల కేంద్రంలోనీ తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్లో మండల కార్యాలయాలలో సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం నేటి సమాజంలో సూర్య దినపత్రిక ప్రజలకు ఉపయోగపడే విషయాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయడంలో ముందంజలో ఉండడం గమనార్హం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు చిన్ను, సీనియర్ అసిస్టెంట్ జుగాధి రావు, ఆర్. రాజేష్, మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గోపి, టి జి బి ఫీల్డ్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది మరియు మండల నాయకులు పాల్గొన్నారు.



## క్రీడాల్లో ఉత్సహంగా పాల్గొనాలి

**మామడ ,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

ఆరెపల్లి సర్పంచ్ క్రీడాకారులు క్రీడల్లో ఉత్సహంగా పాల్గొనాలని సర్పంచ్



జంగిలి రాజవ్వ మల్లయ్య అన్నారు. గురువారం మామడ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో క్లస్టర్ స్థాయి సిఎం కప్ పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రానించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఉన్నారు.

## కేటీఆర్ సమక్షంలో

### భారాసాలో చేరిన పొన్నం హరీష్

**మందమర్రి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

రానున్న ఎన్నికల్లో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ గెలుపు కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తానని మందమర్రి పట్టణ యూత్ నాయకుడు పొన్నం హరీష్ స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్




సమక్షంలో ఆయన అధికారికంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ హరీష్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. మందమర్రి పట్టణానికి చెందిన యూత్ నాయకుడిగా గుర్తింపు పొందిన పొన్నం హరీష్ డాక్టర్ రాజారమేష్ ముఖ్య అనుచరుడిగా రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు. గతంలో జనసేన పార్టీ మాజీ పార్లమెంట్ కమిటీ మెంబర్‌గా పనిచేసిన ఆయన అసెంబ్లీ ఎన్నికల ముందు డాక్టర్ రాజారమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో రాజారమేష్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల ముందు రాజారమేష్ బారాసా పార్టీలో చేరగా హరీష్ బారాసాకు మద్దతుగా రాజారమేష్ ముఖ్య అనుచరుడిగా కొనసాగారు. ఎట్టకేలకు బుధవారం బాల్క సుమన్ డాక్టర్ రాజారమేష్ ఆధ్వర్యంలో పొన్నం హరీష్ అధికారికంగా భారాసా పార్టీలో చేరారు. యూత్?లో మంచి పట్టున్న నాయకుడిగా మందమర్రి పట్టణ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న హరీష్ చేరికతో భారాసా పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారాసా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, డాక్టర్ రాజారమేష్‌తో పాటు బారాసా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవకాశం వచ్చినప్పుడే క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

**కడెం,సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎలగడప సర్పంచ్ నర్సింగ్ అశ్విత,రమేశ్ సూచించారు.కడెం మండలంలోని ఎలగడప ప్రభుత్వ పాఠశాలలో రెండో ఎడిషన్ సీఎం కప్ కబడ్డీ, ఖోఖో పోటీలను సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ రాపర్తి శ్రీనివాస్, పంచాతియతీ కార్యదర్శి నరేశ్ కుమార్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశం వచ్చినప్పుడే తమ క్రీడానై పుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కూచనపల్లి శ్రీనివాస్, ఫీల్డు అసిస్టెంట్ వసంత శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలను పోటీలుగా కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవర్చుకోవాలి

**మందమర్రి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని మందమర్రి మండలంలోని సర్పంచులు పెంచాల మధు, నెండుగురి పున్నం, సెగ్గం వెంకటేష్, సుంకరి దివ్య లు విద్యార్థులకు సూచించారు. మండలంలోని పొన్నారంలో సీఎం కప్-2026 క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను గురువారం వారు ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు అపార అవకాశాలు ఉన్నాయని అన్నారు.





విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు.విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే చదువుతోపాటు వారికి నచ్చిన క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని విద్యార్థులు క్రీడల్లో రాణించి గ్రామానికి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయని, గ్రామ పంచాయతీ తరపున క్రీడా సౌకర్యాల మెరుగుదలకు పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యతో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన మండల జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం. రాఫెల్ రెడ్డి, పీడీ శ్రీనివాస్,వ్యాయామ ఉపాధ్యాయులు (పిఈటీ) రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### దుర్యోదనుడిగా ఆకట్టుకున్న

## ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్

**కడెం,సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న జిల్లా ఉత్సవాలలో కడెం మండలం ఎలగడప ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుచనపల్లి శ్రీనివాస్ పాల్గొని ఉత్తమ ప్రతిభకనబరిచారు. మయసభలో దుర్యోధనుడి వేషధారణలో ఏకపాత్రాభినయంతో అందరినీ ఆకట్టుకున్నారు. దీంతో నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, కళా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు పద్మ, అంతర్జాతీయ కళాకారుడు నల్ల రామ్‌రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించారు.




## రాజశ్యామల పీఠంలో శ్యామల నవరాత్రి ఉత్సవాలు వైభవం

**నిర్మల్ ప్రతినిధి జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని రాజశ్యామల పీఠంలో మహాదేవ్ శక్తి సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్యామల నవరాత్రి ఉత్సవాలు భక్తులు విశేషంగా పాల్గొనటంతో ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా నాలుగో రోజు గురువారం, జనవరి 22న నిర్వహించిన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ హసంతీ శ్యామలాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి కృపానుగ్రహం ప్రసాదించారు.నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా వేల మంది సువాసినీలతో కోటి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజలో వేలాది మహిళలు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణను శ్రద్ధగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన సింహ శక్తి అవార్డు ప్రదానం కార్యక్రమంలో,శ్యామల నవరాత్రి ఉత్సవాల్లో విశేష సేవలు అందించిన మహిళ హరిత గజ్వేల్‌కి మహాదేవ్ శక్తి సంస్థాన్ వ్యవస్థాపకులు శివరాజ యోగి కృష్ణ స్వామీజీ వారు ఘనంగా సింహ శక్తి అవార్డు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ మహిళా శక్తి సమాజ నిర్మాణానికి మూలాధారం. సేవ, త్యాగం, అంకితభావంతో ముందుకు సాగే మహిళలను గౌరవించడమే ఈ అవార్డు లక్ష్యం అని తెలిపారు.శ్యామల నవరాత్రి ఉత్సవాలు భక్తి, శక్తి, సేవ భావనలతో కొనసాగుతూ మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు, మహిళలు, సేవాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.





### పాఠశాల స్థాయి క్రికెట్ విజేతలకు

## తహసీల్దార్ బహుమతుల ప్రధానం

**మందమర్రి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

అంజనిపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నజీర్ సౌండ్స్ అండ్ లైట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన పాఠశాల స్థాయి క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన విజేతలకు మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయని విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే చదువుతోపాటు వారికి నచ్చిన క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన తొమ్మిది పాఠశాలలు పాల్గొనగా హోరా హోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో సింగరేణి ఉన్నత పాఠశాల జట్టు విజయం సాధించగా, కృష్ణవేణి టాలెంట్ ఉన్నత పాఠశాల రన్నర్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాంవేణు, పోటీల నిర్వాహకులు సమీర్, గుల్షన్, చంటి, శీను, ప్రసాద్, ఖలీల్, హభీబ్, నజీర్ సౌండ్స్ బృందం సభ్యులు పాల్గొన్నారు.



# నా భారత్ - నా ఓటు

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగులు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని, సంబంధిత ఫోటోలు, వీడియోలను ఆయా శాఖల సోషల్ మీడియా ఖాతాలలో అప్ లోడ్ చేయాలని, ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఓటరు దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అధికారులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసిన ఏజన్సీ షెడ్యూల్ కులాల నాయకులు

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏజన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యకులు కాటం రమేష్ ఏజెన్సీ లో దళితులు



ఎదురుకుంటూన్న సమస్య పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారితో పాటు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దావుల రమేష్ ,జిల్లా మహిళా అధ్యాశురాలు కదమన్ల రాజమణి,నర్సింగ్ మోరే,కాంబ్లే బాలాజీ నార్నూర్ మండల అధ్యక్షులు కాంతారావు దుర్గే తదితరులు పాల్గొన్నారు.

## రాజురా గ్రామంలో వారసంత ప్రారంభం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామంలో గురువారం వారసంతను అధికారికంగా ప్రారంభించారు. రాజురాలో వారసంత ఏర్పాటు కావడంతో చుట్టుపక్కల తండా గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేకూరనుంది. ఇప్పటి వరకు కూరగాయలు, నిత్యావసర వస్తువుల కొనుగోళ్ల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, రాజురా లోనే వారసంత ప్రారంభం




కావడంతో బావాపూర్ ( ఆర్), చందు నాయక్ తండా, దాసు నాయక్ తండా, సింగాపూర్ గ్రామాల ప్రజలకు దూర ప్రయాణం తప్పనుంది. అందుబాటులోనే అన్ని రకాల కూరగాయలు, సరుకులు లభించనున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. వారసంత ద్వారా గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేగంటి మల్లేశ్, ఉప సర్పంచ్ సంజీవ్, గడ్డం రవీందర్, చిన్నం రవీందర్ ,లక్ష్మణ్, రమణ, రాజేందర్ ,తదితర నాయకులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కర్జవెల్లిలో కొలువుదీరిన జాతర సందడి

### - భక్తుల గుండెల్లో సమ్మక్కసారలమ్మ నామస్మరణ

**చింతలమానేపల్లి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని కర్జవెల్లి గ్రామంలో సమ్మక్కసారలమ్మ జాతర బోనాల పండుగ భక్తుల హర్షోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తూ పూజారి, గ్రామస్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసి ఊరేగింపుగా అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. డప్పుల చప్పుళు ,, భక్తి గీతాలతో గ్రామమంతా జాతర సందడితో మార్మోగింది. సమ్మక్కసారలమ్మలకు కుంకుమ పూజలు, దీపారాధనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు మొక్కులు తీర్చుకుని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. అమ్మవార్ల దయతో గ్రామం సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. జాతర సందర్భంగా కర్జవెల్లి గ్రామం పండగ కళను సంతరించుకుంది. గ్రామస్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జన్నారం మండల

### సర్పంచుల ఫోరం కమిటీ ఎన్నిక

**జన్నారం, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల సర్పంచ్ల ఫోరం కమిటీని గురువారం జన్నారం లో పలువురు సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా అందులో కేవలం తొమ్మిది మంది సర్పంచులు పాల్గొని కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కామన్ పల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, ఉపాధ్యక్షులుగా రాంపూర్, రోటి గూడ, చింతగూడ సర్పంచ్ లు నూతి రామయ్య, జిల్లపల్లి గోపాల్, సుతారి సుమలత, అలాగే సంయుక్త కార్యదర్శిగా మహమ్మదాబాద్ సర్పంచ్ రామటెంకి శంకర్, కార్యవర్గ సభ్యులుగా హాస్టల్ తండా, మురిమడుగు సర్పంచులు జయశ్రీ, యాదగిరి భారతీదేవి లు ఎన్నికయ్యారు.



## కాంగ్రెస్ జెండా పట్టని రత్నం లక్ష్మికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎలా ఇచ్చారు

### - ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమాధానం చెప్పాలి.
### - సీనియర్ కాంగ్రెస్ నేత దుర్గం గోపాల్ ఎద్దేవ.

**బెల్లంపల్లి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

ఏనాడు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని రత్నం లక్ష్మికి బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎమ్మెల్యే ఇవ్వడంఅప్రజాస్వామికమని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుర్గం గోపాల్ పేర్కొన్నారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టి ఉద్యమాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తిని పోలీస్ కేసులో గురైన సీనియర్ నాయకులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ విస్మరించి కాసిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తల్లి రత్నం లక్ష్మికి ఒకే ఇంట్లో రెండు పదవులు ఎలా ఇచ్చారని ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మిగిలిపోయి ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కూడా రత్నం ప్రదీప్ తండ్రికి ఇవ్వాలని దుర్గం గోపాల్ ఎమ్మెల్యేకు సూచించారు. ఎమ్మెల్యే చుట్టూ ఉండే కొంతమంది నాయకుల మాటలు నమ్మి ఈ పదవిని 25 లక్షల రూపాయలకు రత్నం ప్రదీప్ ఈ పదవిని కొనుగోలు చేశారని దుర్గం గోపాల్ ఆరోపించారు. బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆశించిన సీనియర్ నాయకులు చిలుముల శంకర్, ముడిమడుగుల మహేందర్,మాజీ ఎంపీటీసీ దుర్గం లక్ష్మి, జుమ్మిడి బానయ్య, జమ్మికుంట విజయ్ కుమార్, పోచంపల్లి హరీష్ ఇతర సీనియర్ నాయకుల్లో ఎవరు ఎమ్మెల్యేకు కనబడలేదా అని ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించారు. రత్నం లక్ష్మికి ఇచ్చిన పదవిని వెంటనే తొలగించి ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే గడ్డం వినోద్ పునఃపరిశీలన చేయాలని అర్హులైన వారు పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ నాయకుల్లో ఎవరికో, ఒకరికి ఈ పదవిని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఉహన నాయకుల మాటలు నమ్మి పార్టీ కోసం కష్టపడ్డ వారిని మరచిపోతే మున్సిపల్ ఎన్నికల్లో అలానే వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి బెల్లంపల్లి నియోజకవర్గంలో 30 ఏళ్లు వెనక్కి పోతుందని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే గుర్తించాలని గోపాల్ సూచించారు. కాసిపేట మండలంలో డిఎంఎఫ్టి నిధులు రూపాయలు 10 కోట్లతో చేపట్టిన పనుల్లో పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఐదు నుంచి పది శాతం పర్సంటేజీలు తీసుకుంటూ నేడు ఆర్థికంగా బలపడ్డాడని గోపాల్ ఆరోపించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గంలో దళితులను మూడు విభాగాలుగా చేసి డబ్బు ఉన్నోళ్లు, డబ్బు లేని వాళ్ళు సంపన్నులుగా విభజించారని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి పనిచేయని రత్నం ప్రదీప్‌కు కారు, లక్షల రూపాయల డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని దుర్గం గోపాల్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ రత్నం ప్రదీప్‌కు రూ,,3 కోట్లు ఎన్నికల్లో ఖర్చు చేయాలని ఇస్తే రూ,,1.50 కోట్లు ఖర్చుచేసి మిగతా రూ,, 1.50 కోట్లు 22 మంది సర్పంచ్ లకు గాను 22 మంది లో ప్రేమ్ సాగర్ రావు గ్రూప్ నేత సత్య పాల్ రావుకు చెందిన వారు. 10 మంది గెలిచారాని, 2 బీఆర్ ఎస్ పార్టీ గెలుచుకుందని, మరొకటి స్వతంత్ర అభ్యర్థి గెలుచుకున్నారని, మిగతా 9 సర్పంచులు గా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి స్వంత ఇమేజ్‌తో గెలిచారాని గోపాల్ స్పష్టం చేశారు.రత్నం ప్రదీప్ నివసించే కాశీపేట గ్రామపంచాయతీలో భూక్య నీల స్వంతంగా డబ్బులు ఖర్చు పెట్టుకొని ఆమెనె గెలిచిందని, ఆయన నివసిస్తున్న ఇంటి ఏరియాలో వార్డు సభ్యులుగా 12 వార్డుల్లో కేవలం 4 వార్డు సభ్యులను ప్రదీప్ గెలిపించుకున్నారని,అదికూడా రెండు వార్డుల్లో సభ్యులను ప్రదీప్ పెట్టలేదన్నారు. ప్రదీప్ కు ఎంత రాజకీయ చతురత ఉందని ఆమె తల్లికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చారో స్పష్టం చేయాలని ఆయన ఎమ్మెల్యే ను డిమాండ్ చేశారు. ఈ విహాయాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాద్ రెడ్డికి పిర్యాదు చేద్దామని ఫోన్ చేస్తే ఆయన ఫోన్‌లో అందుబాటులోకి రావడం లేదన్నారు. మంత్రితో ఉంటే ఎవరి ఫోన్ కు స్పందించనని వాట్సాప్‌లో రఘునాద్ రెడ్డి మెసేజ్ పెట్టారని గోపాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జికి, ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రికి వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయనున్నట్లు దుర్గం గోపాల్ వివరించారు.



# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన బెల్లంపల్లి ఏరియా జిఎం



**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ఏరియా గోలేటి, ఖైరిగుర ఓసి వద్ద పలు అభివృద్ధి పనులను జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి గురువారం ప్రారంభించారు.గోలేటి టౌన్ షిప్‌లో ఆధునీకరించిన అధికారుల క్లబ్ ఏసీ హాల్, ఖైరిగుర ఓసి వద్ద ఇటీవలే నిర్మించిన బిటీ రోడ్డు, వట్టి వాగు పై వంతెనల ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. సింగరేణి వ్యాప్తంగా మారుమూల ప్రాంతంగా పేరున్న గోలేటి లో ఉద్యోగుల కోసం సౌకర్యాలు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. అన్నిశాఖల అధికారుల సమన్వయంతో స్వల్ప కాలంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒకే రోజు మూడు పూర్తి చేసిన పనులను ప్రారంభించడం గర్వకారణం అని, బెల్లంపల్లి ఏరియాలో జిఎం కల్పిస్తున్న సౌకర్యాలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓటు జిఎం కె. రాజమల్లు, గోలేటి ఓసి పిఓ ఉమాకాంత్, డీజీఎం సివిల్ ఎస్కె మదీనా బాషా, డీజీఎం(ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహేర, సిహెచ్పి హెచ్ఓడి కోటయ్య, వర్క్ షాప్ ఎస్ ఈ జ్ఞానేశ్వర్,పర్సనల్ హెచ్ఓడి ఎం.శ్రీనివాస్ అన్నివిభాగాల హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం
### - శాలువాతో సన్మానించిన డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క - బట్టి విక్రమార్కతో ప్రజల ముఖాముఖి గోండి సమస్యలను తెలుగులో వివరించిన ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**జైనూర్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు జైనూర్ మండలం జంగాం హనుమాన్ ఘాట్ వద్ద డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం బట్టి విక్రమార్క జంగాం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బూసిమెట్ట గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా గోండి భాషలో ప్రజలు తమ సమస్యలను వివరించగా,డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క వాటిని ఉప ముఖ్యమంత్రికి తెలుగులో వివరించారు.గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజల అవసరాలపై సుగుణక్క విపులంగా వివరించగా, సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బెల్లయ్యనాయక్, ఎమ్మెల్సీ దండే విట్టల్,మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, నియోజకవర్గం ఇంచార్జ్ శ్యామ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, జంగాం సర్పంచ్ పెందూర్ అనుసాయ అర్జున్,ఉపసర్పంచ్ సయ్యద్ సజాద్,బూసిమెట్ట సర్పంచ్ దుర్వ సింధు–నాగోరావు, మండల అధ్యక్షులు ముఖిద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా
### నార్నూర్, గాడిగుడ, సిరికొండ, బజార్హత్నూర్, భీంపూర్ మండలాలలో మొదటి విడత లైసెన్స్ మేళా- ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** ఆదివాసి యువతకు డ్రైవింగ్ లైసెన్సు అందజేయాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు మండలాల యువకులకు మొదటి విడత డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమం ప్రారంభమైనట్లు తెలిపారు.స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు పలువురికి కంప్యూటర్ ఆధారిత పరీక్ష ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్‌లో భాగంగా ఈ సంవత్సరం ఆదివాసి యువతకు ముఖ్యంగా ఐదు మండలాలు నార్నూర్, గాదిగూడ, సిరికొండ, బజార్హత్నూర్, భీంపూర్ మండలాల్లోని 400 మంది యువకులకు మొదటి విడతలో భాగంగా లర్నింగ్ లైసెన్స్ అందజేయడం జరిగిందని ఇప్పటివరకు 50 మంది యువకులకు పర్మనెంట్ లైసెన్స్ అందజేసి ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు.పూర్తిస్థాయిలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ఒకవేళ ప్రమాదంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే ప్రమాద భీమ వర్తించడానికి లైసెన్సు ఉపయోగపడుతుందని తెలిపారు. లైసెన్సు ద్వారా యువతకు వాహనాన్ని నడిపే నైపుణ్యం లభిస్తుందని తెలిపారు. ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ స్థానిక ఆర్టీవో కార్యాలయంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆధారిత లైసెన్స్ పరీక్షలను పరిశీలించారు.యువత రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఆర్టీవో కార్యాలయం ఏవో జైవంతరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు బెల్లంపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకు స్థాపన
### - స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ మనోజ్.

**బెల్లంపల్లి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**
నేడు బెల్లంపల్లి పట్టణంలోని శాంతి ఖనిబస్తీ సమీపంలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్



పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఇతర అధికారులు పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా పాఠశాల నిర్మిస్తున్న స్థలాన్ని గురువారం సాయంత్రం సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ ఎల్ కృష్ణ, ఆర్ఐ మురళీధర్ రావులు పరిశీలించారు. టీ జీ డబ్ల్యూ డీ సీ అసిస్టెంట్ ఇంజనీర్ గుండేటి వినయ్ కుమార్ ను సబ్ కలెక్టర్ పాఠశాల స్థితిగతులను ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది బెల్లంపల్లికి ఇంటిగ్రేటెడ్ ర్సిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసిన విషయం విధితమే. రూ,, 200 కోట్ల ఖర్చుతో 25 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఏడాది కాలంలో ఈ పాఠశాలను నిర్మించనున్నారు. పాఠశాల సుభాష్ నగర్, శాంతిఖని బస్తీల మధ్యలో నిర్మిస్తుండడంతో మరింతగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

**ఖానాపూర్ టౌన్ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావ్ ఆకస్మికముగా తనిఖీ చేసినారు. శుక్రవారం రోజున జరిగే




తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ఏర్పాట్లను పరిశీలించినారు. అనంతరం ఆయనకు కళాశాల సిబ్బంది శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ఉన్నారు.
ఖానాపూర్ పట్టణంలోని

## ఇందిరమ్మ చీరలు పంపిణీ

**ఖానాపూర్ రూరల్ జనవరి 22 సూర్య మేజర్ న్యూస్.** నాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు విద్యానగర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేసిన ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మైనార్టీ పట్టణ అధ్యక్షులు 8వ వార్డు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు శౌకత్ పాషా ఈ కార్యక్రమంలో 8వ వార్డు



ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు భైరవేణి తారక్క షేక్ అమెర్ డ్వాక్రా గ్రూప్ మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కాపాడండి

**బేల, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్ :**
బేల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఒల్లఫ్ వార్ భాగ్యలక్ష్మి దేవన్న ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించరు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకొచ్చారు.




బేల గ్రామంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నారని సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. మండలకేంద్రంలో విచ్చలవిడిగా ఏర్పడిన బెల్టు షాపుల వల్ల యువత చెడు మార్గంలో పయనిస్తున్నారని బెల్ట్ షాపులను తొలగించాలని పేర్కొన్నారు. గ్రామ సభలో ఆయా శాఖల అధికారులు పాల్గొనేలా చూడాలని గ్రామస్థులు కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సభలో గ్రామస్థులు పలు సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకొచ్చారని ప్రతి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఉప సర్పంచ్ బ్యాతం ప్రకాష్,వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందుతున్ని పట్టుకున్న బెల్లంపల్లి పోలీసులు

**బెల్లంపల్లి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ హనోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొద్ది రోజుల క్రితం వరుస దొంగతనాలు చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన



నిందితుడు పరారు కావడం జరిగిందన్నారు. అట్టి నిందితుడి ఆచూకీ కోసం వారి గ్రామానికి తమ సిబ్బంది వెళ్లడం జరిగిందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రైసెన్ జిల్లా సాంచి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ గుల్ గాం గ్రామానికి చెందిన రోషన్ అనే నిందితుడి గ్రామానికి సిఐ, ఎస్సైతో పాటు 6 గురు సిబ్బంది అక్కడికి వెళ్లడం జరిగిందన్నారు .అక్కడి గ్రామస్తులు నిందితున్ని పోలీసుల కస్టడీకి ఇవ్వకుండా అడ్డుకోవడం అదేవిధంగా తమ పోలీసులపై దాడికి ప్రయత్నించగా అక్కడి పోలీసు సహాయంతో నిందితుని పట్టుకోవడం జరిగిందన్నారు. దొంగతనం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రోషన్ ను పట్టుకొని అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన సిఐ హనోక్, ఎస్సై కిరణ్ కుమార్, ఎస్ఐ ప్రసాద్ నెన్నెల్‌తో పాటు సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించడం జరిగిందని తెలిపారు.

## శివాలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం
### - ఫిబ్రవరి 1న సనాతన ధర్మ సేవా సమితి కార్యక్రమం

**సిరికొండ, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**
సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం ఈసారి ఫిబ్రవరి 1న (ఆదివారం) జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం భవ్య దివ్య శోభాయాత్ర నిర్వహించనున్నారు.కార్యక్రమంలో నారాయణ మహారాజ్ ప్రవచనాలు, అలాగే వివిధ మండలాల నుంచి వక్తల ప్రసంగాలు ఏర్పాటు చేసినట్లు సమితి సభ్యులు తెలిపారు. అనంతరం సనాతన ధర్మ సేవా సమితి వార్షికోత్సవ సభ కూడా జరుగనుంది.కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హనుమాన్ చాలీసా సామూహిక పారాయణాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



## పెంచికల్ పేట్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం

**పెంచికల్ పేట్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో నూతన కరెంట్ లైన్ పోల్స్‌లు, వంగిన పోల్స్‌లు, కిందకు వేలాడుతున్న వైర్లు తదితర విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ తీర్మానం పత్రాన్ని సర్పంచ్ ఉస్మాన్ లైన్ ఇన్స్పెక్టర్ కిషన్‌కు



అందజేశారు.గ్రామసభ సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు ఈ సమస్యలను వివరంగా చర్చించి, త్వరిత పరిష్కారం కోరారు. విద్యుత్ సమస్యల వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ ఉస్మాన్ పత్రంలో పేర్కొన్నారు. లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో జేఎల్ఎం వికాస్ మరియు విద్యుత్ సిబ్బంది చందు పాల్గొన్నారు.

## మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులుగా కుడెల్లి అశోక్ నియామకం

**లక్షెట్టిపేట, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్ :**

మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ నూతన అధ్యక్షులుగా లక్షెట్టిపేట కు చెందిన న్యాయవాది కుడెల్లి అశోక్ ను నియమిస్తూ మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 21న ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కోర్టుకు వచ్చిన



సందర్భంగా ఈ నియామకం ఉత్తర్వు లెటర్ ఇచ్చినట్టు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ పరిధిలో ఉన్న మాదిగ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అదే విధంగా వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి సర్పంచ్‌కు వినతి

**పెంచికల్ పేట్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలం ఎల్లూర్ గ్రామపంచాయతీ గ్రామంలోని వివిధ సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు గురువారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సర్పంచ్ చప్పిడి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 10 వార్డు సభ్యులు హాజరయ్యారు.సమావేశంలో గ్రామంలోని




పలు సమస్యల గురించి విస్తృత చర్చ జరగడంతో ముఖ్యంగా పదవ వార్డులో ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం వార్డు సభ్యురాలు ఒంగ్రే సునీత సర్పంచ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సభ్యులు కోరారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## శ్రీరాముని పై భక్తి చాటుకున్న పానీపూరి యజమాని

**పెంచికల్ పేట్, జనవరి 22,సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలంలో గురువారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పానీపూరి బండి నడుపుకునే చరణ్ శ్రీరాముని అపర భక్తుడు అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠాపన రోజు పురస్కరించుకొని తన పానీ పూరిని మండలవాసులకు ఉచితంగా పంపిణీ చేశాడు.చరణ్ మాట్లాడుతూ, రాముని ప్రతిరోజూ పూజిస్తానాని,ఈ భక్తితో మండల ప్రజలకు పానీపూరి ఉచితంగా పెట్టడం నాకు అపార సంతోషాన్నిస్తోంది. ఇది దేవునికి సమర్పించినట్టే అని ఇలా ప్రతి సంవత్సరం పానీ పూరి నీ ఉచితంగా పంపిణీ చేస్తానని తెలిపాడు.దీంతో స్థానికులు చరణ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో రమేష్ , మండల వాసులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వార్డ్ మెంబర్

**దస్తూరాబాద్, జనవరి 22 ,సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆకొండపెట్ గ్రామంలోని మూడో వార్డు మెంబర్‌గా గెలుపొందిన బొంపెల్లి హరికృష్ణ గ్రామంలోని ప్రజలు రాత్రి సమయంలో వీధుల్లో సరైన సదుపాయాలు లేక ప్రజల ఇబ్బంది పడుతున్నారని స్తంభాలకు వీధి దీపాలు (ఎల్ఇడి లైట్స్)



అందించడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,గోపాల్,మహేష్,సంజీవ్,లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## మందపెల్లి లో సిఎం కప్ క్రీడలు

**పెంబి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:** పెంబి మండలంలోని మందపెల్లి గ్రామలో గురువారం సిఎం కప్ క్రీడలను నిర్వహించారు.మందపెల్లి క్లస్టర్ పరిధిలోని వేణునగర్, నాగపూర్ లోని పిల్లలకు ఈ పోటీలను నిర్వహించడం



జరిగింది. ఇందులో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, ఎంపీఓ అనిల్, మందపెల్లి సర్పంచ్ బైరెడ్డి రజిత రాజేందర్, ఉపసర్పంచ్ మట్ట రాజబాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన కళాకారులను అభినందించిన ఏరియా జిఎం

**మందమర్రి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

మహారాష్ట్రలోని నాగపూర్‌లో డబ్ల్యూసీఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 17 న నిర్వహించిన కోలిండియా పోటీల్లో సింగరేణి ఉద్యోగులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించిన కళాకారులను సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అభినందించారు. గురువారం జిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కోలిండియా పోటీల్లో పలు విభాగాల్లో సింగరేణి కళాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు. సాంస్కృతిక పోటీల్లో 10 జట్లు పాల్గొనగా, సింగరేణి తరపున మందమర్రి ఏరియా నీలాల శ్రీనివాస్ సాంస్కృతిక విభాగం సభ్యులు జానపద నృత్యంలో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ కళాకారులు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో జరిగే పోటీలలో పాల్గొని సింగరేణి సత్తా చాటాలని, మరెన్నో పతకాలు సాధించి సింగరేణి కి కోల్ ఇండియా లెవెల్ లో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, ఎఐటియుసి రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డిజిఎం పర్సనల్ అశోక్, ఎస్కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, టీం మేనేజర్ కార్తిక్, శాంతిఖని గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హ, జిఎం స్థాయి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ తో పాటు ఈ విజయంలో భాగస్వాములైన కళాబృంద సభ్యులు, కళాకారులు నీలాల శ్రీనివాస్, కెఆర్ సంపత్, యు సాగర్, ఎం విజయ్, ఎల్ వినయ్, ఏలూరు శ్రీనివాస్, కె వెంకటస్వామి, పీ స్వామి, ఎస్ అనిల్‌కుమార్, ఎగ్గేటి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి ... సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి.

**ఖానాపూర్ టౌన్,సూర్య మేజర్ న్యూస్** ఆటలు మానసిక పరిపక్వతకు దోహదం చేస్తాయని, గెలుపు ఓటములతో పనిలేకుండా ప్రయత్నించాలని ఖానాపూర్ మండల పాత ఎలాపూర్ గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్అన్నారు సి.ఎం.కప్ చైర్మన్ ఎంపీడీవో రమాకాంత్ ఎంఈఓ సంధ్యారాణి నాలుగు గ్రామ పంచాయతీల క్లస్టర్ సి.ఏం.కప్ క్రీడాకారుల ఎంపిక పోటీలు పాత ఎల్లాపూర్ లో గురువారం జరిగిన సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామపంచాయతీల క్రీడాకారులతో కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ ఆటల్లో పోటీలు నిర్వహించారు. సభలో వక్తలు మాట్లాడుతూ మానసిక దృఢత్వం, ఆరోగ్యం కోసం ఆటలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడాకప్ కన్వీనర్, ఎం.ఇ.ఓ సంధ్యారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆసూరి రమాదేవి క్లస్టర్ గ్రామల సర్పంచులు ఉప సర్పంచ్లు గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎల్లాపూర్ సర్పంచ్ ఎలేటి ప్రశాంత్ రెడ్డి పండ్లు పానీయాలు మినరల్ వాటర్ సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## సర్పంచులతో మండల ప్రత్యేక అధికారి సమావేశం

**పెంచికల్ పేట్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్,ఎంపీడీఓ ఆల్బర్ట్ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ ఆల్బర్ట్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి వి.బి.జె. రామ్ జీ పేరు మార్చారని, ఈ ఆర్థిక




సంవత్సరంలో మిగిలిన పనులను పూర్తి చేయాలని, ప్రతి కుటుంబానికి 100 రోజుల పని అవకాశం కల్పించాలని సూచించారు.గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం, కిచెన్ గార్డెన్లు, నర్సరీలు వేగంగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా ముగించాలని ఆదేశించారు. సీఎం కప్-2025 ద్వారా గ్రామీణ క్రీడాకారులకు అవకాశాలు, గ్రామ స్థాయి క్రీడల ప్రోత్సాహం, వేసవి నీటి సమస్యలపై చర్చించారు. ఫిబ్రవరి 1 నుంచి 20 వరకు గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు అవుతాయని తెలిపారు.సమావేశంలో మండల పంచాయితీ అధికారి మహేందర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ప్రణీత్, హౌసింగ్ ఏఈ అక్షిత,ఎపిఓ సతీష్, ఇరిగేషన్ అధికారులు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దాం .. సర్పంచ్ కొండ్ర సులోచన

**పెంచికల్ పేట్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్:**

గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దామని,సమస్యలను కలిసికట్టుగా పరిష్కరిద్దాం అంటూ కమ్మర్‌గాం సర్పంచ్ కొండ్ర సులోచన భాస్కర్ పిలుపునిచ్చారు.గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం కమ్మర్‌గామ్‌లో గ్రామసభ నిర్వహించారు.ఈ సమావేశంలో వార్డు సభ్యులు తమ వార్డుల్లో ఉన్న సమస్యలు ప్రస్తావించారు. పారిశ్రామికత, తాగునీటి సరఫరా విషయాల్లో ఎదురయ్యే సమస్యలను సానుకూలంగా విన్న సర్పంచ్ ఇవి ఎప్పటికీ పరిష్కరిస్తాం. రాబోయే సమస్యలను కలిసి ఎదుర్కొని గ్రామాన్ని




ముందువరుసలో నిలబెట్టాలి. ప్రజలు, సభ్యులు సహకరించాలి. అన్ని సమస్యలు సామరస్యంగా పరిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుడిమెత్త తిరుపతి, పంచాయతి కార్యదర్శి గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీహరి, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## సంస్కార్ స్కూల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

**భైంసా టౌన్,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాల విద్యార్థులు పట్టణ పోలీసుల సహకారంతో రోడ్డు భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగాఐ డ్రైవ్ సేఫ్-ప్లీజ్ యు టుఅనే నినాదంతో సంస్కార్ స్కూల్ విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం కలిసి ఆటో డ్రైవర్లు,ఇతర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కలిగించే లక్ష్యంతో వినూత్న రీతిలో ఆటో స్టిక్కర్లను రూపొందించి బైంసా పట్టణంలోని అనేక ఆటోలపై అతికించారు.స్టిక్కర్లతో కూడిన ఆటో వెనుక ప్రయాణించే ప్రయాణికులు మరింత జాగ్రత్తగా ప్రయాణించేలా రోడ్డు భద్రత నియమావళి అంశాలను అందులో పొందుపరచడం ఎంతో అభినందనీయమని పట్టణవాసులు కొనియాడారు.అంతేగాకుండా పోలీసుల సహకారంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు రోడ్డు భద్రత కరపత్రాలను పంపిణీ చేస్తూ డ్రైవింగ్ సమయంలో హెల్మెట్,సీట్ బెల్ట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలని పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యానికి చేరాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని సూచించారు.ఈ సందర్భంగా పోలీసు వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించడం అభినందనీయమని,రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగస్వామ్యం అయిన సంస్కార్ పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివాజీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

